News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :180 | ఖమ్మం | గురువారం, ఆగస్టు 14, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కంచ గచ్చిబౌలి గ్రీనరీ అంశంలో
# సుప్రీంకోర్టు సీరియస్..
## ఆరు వారాల్లో ప్లాన్ ఇవ్వండి!

- కంచ గచ్చిబౌలిలో నరికిన చెట్ల స్థానంలో పచ్చదనం పునరుద్ధరించాలని ఆదేశం
- సవరించిన ప్రణాళికకు తెలంగాణ ప్రభుత్వానికి ఆరు వారాల గడువు
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని 400 ఎకరాల భూమిపై వివాదం
- చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ
- అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసం తగదని సుప్రీం స్పష్టీకరణ
- చెట్ల నరికివేత నిలిపివేసినట్లు కోర్టుకు తెలిపిన ప్రభుత్వం

వివరాలు 2లో..






# జోరువాన..
# యమ యాతన

- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- ఉమ్మడి ఆదిలాబాద్‌లో కుండపోత
- మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో అత్యధికంగా 23.3 సెం.మీ.
- పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు
- రాష్ట్రంలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలే
- నేడు మూడు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు



రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఎడతెరిపి లేకుండా కుండపోత వర్షం కురిసింది. రాజధాని హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లడంతో రాకపోకలు స్తంభించిపోయాయి




వివరాలు 2లో..

# మరోసారి ప్రచారం చేయను



బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసును విచారిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఎదుట సినీనటి మంచు లక్ష్మి బుధవారం హాజరయ్యారు. తాను గేమింగ్ యాప్‌నకు ప్రచారం చేశానని ఆమె వాంగ్మూలమిచ్చినట్లు తెలిసింది. ఈ క్రమంలో ప్రచార ఒప్పందానికి సంబంధించిన పత్రాలతోపాటు బ్యాంకు ఖాతాలను ఈడీ పరిశీలించినట్లు సమాచారం. యాప్ నిర్వాహకుల కార్యకలాపాలపై తనకు సమాచారం లేదని ఆమె విన్నవించినట్లు.. మరోమారు ఇలాంటి ప్రచారంచేయనని చెప్పినట్లు తెలిసింది. విచారణ అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు ఆమె ఈడీ కార్యాలయం నుంచి వెళ్లిపోయారు. ఇప్పటివరకు సినీనటులు ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ, రాణా ఈడీ విచారణకు హాజరై వాంగ్మూలాలిచ్చారు.

## పరిశ్రమల తనిఖీలకు ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ

- అనుమతుల్లో అవకతవకలపై ఫిర్యాదులు వస్తున్నాయి
- పీసీబీ అధికారులపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం



పరిశ్రమల తనిఖీలకు కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ)లో ఉన్న టాస్క్‌ఫోర్స్ స్థానంలో వివిధ శాఖల అధికారులతో ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తామంటూ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. ఈ కమిటీలో ఒక ఐఏఎస్, ఒక ఐపీఎస్ అధికారితోపాటు అటవీ, రెవెన్యూ, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) అధికారులు, పర్యావరణ పరిరక్షకులు ఉంటారని ఆమె స్పష్టంచేశారు. పీసీబీ పనితీరుపై

వివరాలు 2లో..

# రీపోలింగ్ ను బహిష్కరిస్తున్నాం



- పులివెందులలో రెండు బూత్ లలో రీపోలింగ్
- అన్ని బూత్ లలో అవకతవకలు జరిగాయన్న అవినాశ్
- కేంద్ర బలగాలతో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్

పులివెందుల జడ్పీ టీసీ ఉప ఎన్నికకు సంబంధించి రెం డు బూత్ లలో ఉప ఎన్నిక జరుగు తోంది. మొన్న జరిగిన పోలింగ్ సందర్భంగా అవకతవకలు జరిగాయంటూ వైసీపీ ఫిర్యాదు చేయడంలో రెండు బూత్ లలో ఎన్నికల సంఘం ఆదేశాల రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి

వివరాలు 2లో..

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

- భారీ వర్షాలు, వరదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- కృష్ణా నదికి 5 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని అంచనా
- లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం
- వరద నీటితో సోమశిల, కండలేరు ప్రాజెక్టులను నింపాలని కీలక సూచన
- చెరువుల గట్లను పటిష్టం చేయాలని, తూడు తొలగించాలని ఆదేశం



వివరాలు 2లో..

# యుద్ధానికి వెళుతున్నారా..

- వాహనాలకు అసహజ రంగులెందుకు?
- ప్రజలను ఎందుకు ఇబ్బందిపెడతారు?
- హైడ్రాపై హైకోర్టు వ్యాఖ్యలు
- ఎఫ్‌టీఎల్‌పై విధాన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి సూచన

వివరాలు 2లో..



# నేడు తెలంగాణ అంతటికీ రెడ్ అలర్ట్ జారీ

- భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ అంతటికీ రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ కేంద్రం
- ఈ మేరకు వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న ప్రకటన
- రాష్ట్రవ్యాప్తంగా నేడు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వెల్లడి



భారీ వర్షాల నేపథ్యంలో హైదరా బాద్ వాతావరణ కేంద్రం తెలంగాణ అంతటికీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ మేరకు వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న ప్రకటిం చారు. ఖమ్మం, భద్రాద్రి, మెదక్, వికారాబాద్, భూపా లపల్లి, ములుగు, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే కామారెడ్డి, జనగామ, కుమురం భీం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్ధిపేట, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రేపు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడొచ్చని నాగరత్న చెప్పారు.

## కోదండరామ్, అమీర్ అలీఖాన్
# నియామకంపై స్టే..

కోదండరామ్, అలీఖాన్‌ల నియామకంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

- నియామకాలపై స్టే విధించిన సుప్రీంకోర్టు
- గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియామకం
- తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలన్న సుప్రీంకోర్టు



వివరాలు 2లో..

# రాజకీయ అక్కసుతోనే తెలంగాణకు అన్యాయం

- సెమీ కండక్టర్ ప్రాజెక్టు కేటాయింపులో కేంద్రం వివక్ష
- మంత్రి శ్రీధర్‌బాబు విమర్శలు

పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలుస్తున్న తెలంగాణపై రాజకీయ అక్కసుతోనే కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



వివరాలు 2లో..

# జోరువాన.. యమ యాతన

. పల్లె, పట్టణం తేడా లేకుండా చాలాచోట్ల రోడ్లు, కాలనీలపైకి వరదనీరు చేరడంతో జనజీవనం అతలాకుతలమైంది. ప్రధానంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు జోరువాన కురిసింది. కన్నెపల్లి (మంచిర్యాల జిల్లా)లో అత్యధికంగా 23.3 సెం.మీ. వర్షపాతం నమోదైంది. భీమిని (మంచిర్యాల)లో 22.6, రెబ్బెన (కుమురం భీం)లో 22 సెం.మీ. వర్షం పడింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వచ్చే నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. ఉరుములు మెరుపులు, గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం 7 నుంచి 12 సెం.మీ. వర్షం కురిసే అవకాశం ఉందని ప్రకటించారు. ఉత్తర తెలంగాణలో 17వ తేదీన వర్షపాతం అధికంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించడంతో ఆ జిల్లాల్లో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నిటికీ సెలవు ప్రకటిస్తూ పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు డాక్టర్ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు.

వరంగల్‌లోని మైసయ్యనగర్ కాలనీలో వరదనీరు తగ్గకపోవడంతో ఓ మహిళ అవస్థలు

**ఉదయం నుంచే ధాటిగా...**

బుధవారం ఉదయం నుంచే వర్షాలు ధాటిగా ప్రారంభమయ్యాయి. తాండూరు (మంచిర్యాల) 18.2, చిట్యాల (భూపాలపల్లి)లో 18 సెం.మీ., మంగపేట (ములుగు) 16.4, నెన్నెల (మంచిర్యాల) 14.6, గిన్నెదరి (కుమురంభీం) 14.3, జంబుగ 13.8, జంకాపూర్ (మంచిర్యాల)లో 13.7, రేగొండ (భూపాలపల్లి)లో 13.3, కుంచవల్లి (కుమురంభీం) లో 12.7 సెం.మీ వర్షపాతం నమోదైంది. సిద్దిపేట జిల్లా పెద్దాపూర్, కరీంనగర్ జిల్లా పోచంపల్లి, ములుగు జిల్లా వెంకటాపురం, చెల్పూరు, మంగపేట, సూర్యాపేట జిల్లా అలంగపురం, పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్, కరీంనగర్ జిల్లా చిగురుమామిడిలలో భారీ వర్షపాతం నమోదైంది.

హైదరాబాద్‌లో బెంగళూరు జాతీయ రహదారిపై వరద ప్రవాహం

**రాజధానిలోనూ..**

రాజధాని హైదరాబాద్‌లో బుధవారం భారీ వర్షం కురిసింది. దక్షిణ నగరంలోని మామిడిపల్లి, శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్ ప్రాంతాల్లో వరుణుడు బీభత్సం సృష్టించాడు. బాలాపూర్ మండలంలోని మామిడిపల్లిలో రాత్రి 9 గంటల వరకు 9.35 సెం.మీ. గరిష్ఠ వర్షపాతం నమోదవగా, శంషాబాద్‌లో 8.7 సెం.మీ. వర్షం కురిసింది. హైటెక్‌సిటీ నుంచి ఖైరతాబాద్ వరకు ఓ మోస్తరు వాన కురవగా, ఉత్తర భాగంలోని శామీర్‌పేట, అల్వాల్, కొంపల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడ్డాయి. గగన్‌పహాడ్‌లో విమానాశ్రయం వైపు వెళ్లే బెంగళూరు హైవేపై మోకాల్లోతు నీరు ప్రవహించింది. నాలుగేళ్ల కిందట జల్‌పల్లిలో ఎదురైన తీవ్రమైన ముంపు సమస్య పునరావృతమైంది. పదుల కొద్దీ కాలనీలు నీట మునిగాయి. పాతబస్తీలోని యాకుత్‌పురలో మహ్మద్ గౌస్ అనే యువకుడు ప్రమాదవశాత్తు జారి నాలాలో పడగా.. హైడ్రా సిబ్బంది నిచ్చెన సాయంతో రక్షించారు. వర్ష హెచ్చరికలు, ఉద్యోగులకు వర్క్ ఫ్రం హెూం ప్రకటనలతో రహదారులపై వాహనాల రాకపోకలు ఓ మోస్తరుగానే కనిపించాయి.

# కంచ గచ్చిబౌలి గ్రీనరీ అంశంలో సుప్రీంకోర్టు సీరియస్..

హైదరాబాద్ నగరానికి ఊపిరితిత్తులుగా భావించే కంచ గచ్చిబౌలి ప్రాంతంలో నరికివేసిన చెట్ల స్థానంలో తిరిగి పచ్చదనాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. 400 ఎకరాల భూమి విషయంలో అడవులు, వన్యప్రాణులు, సరస్సులకు ఎలాంటి నష్టం జరగకుండా చూసేలా సవరించిన ప్రణాళికను ఆరు వారాల్లోగా సమర్పించాలని స్పష్టం చేసింది.

ప్రధాన న్యాయిమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. కోర్టు ఆదేశాల మేరకు చెట్ల నరికివేతను పూర్తిగా నిలిపివేసినట్లు తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు తెలిపారు.

అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే ఆ అభివృద్ధి సుస్థిరంగా ఉండాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పర్యావరణం, వన్యప్రాణుల ప్రయోజనాలను కాపాడుతూనే అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వస్తే గతంలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటామని, అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తామని తెలిపారు. అయితే సమగ్ర ప్రణాళిక తయారు కోసం ఆరు వారాల సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది.

**ఏం జరిగింది?**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని ఈ భూమిలో ఐటీ మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) ద్వారా వేలం వేయాలని ప్రభుత్వం భావించింది. దీనికోసం పెద్ద ఎత్తున చెట్లను నరికివేయడంతో పర్యావరణవేత్తలు, యూనివర్సిటీ విద్యార్థులు తీవ్ర ఆందోళన చేపట్టారు. దీంతో ఈ విషయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి ఏప్రిల్‌లో విచారణ ప్రారంభించింది. ఏప్రిల్ 3న చెట్ల నరికివేతపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సుప్రీంకోర్టు, క్షేత్రస్థాయి పరిశీలనకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సీఈసీ)ని ఆదేశించింది. జరిగిన నష్టాన్ని చూసి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం, గతంలో విచారణ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నరికివేసిన అడవిని పునరుద్ధరించాలని, లేదంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపాల్సి ఉంటుందని మే నెలలో హెచ్చరించింది. మంచి ప్రతిపాదనతో వస్తే కేసును ఉపసంహరించుకుంటామని, అయితే ధ్వంసమైన అడవిని మాత్రం కచ్చితంగా పునరుద్ధరించాలని కోర్టు స్పష్టం చేసింది.

# కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకంపై స్టే..

దిల్లీ: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలను

భారత రాష్ట్ర సమితి నేత దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. నేడు తీర్పు వెలువరించింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన

మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది.

# రాజకీయ అక్కసుతోనే తెలంగాణకు అన్యాయం

విమర్శించారు. సెమీకండక్టర్ ప్రాజెక్టు కేటాయింపులో వివక్ష చూపించి, రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమను చూపిస్తోందంటూ బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో మండిపడ్డారు. "ప్రపంచస్థాయి అధునాతన సిస్టమ్ అండ్ ప్యాకేజింగ్ ఫెసిలిటీ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. మహేశ్వరంలో 10 ఎకరాల భూమి కేటాయించాం. అన్ని రకాల సబ్సిడీలకు ఆమోదం తెలిపాం. రికార్డు సమయంలో అన్ని అనుమతులిచ్చాం. ఇండియా సెమీకండక్టర్ మిషన్‌కు తుది ఆమోదం లభిస్తే.. పనులు మొదలు పెట్టేందుకు సదరు ఇన్వెస్టర్ సిద్ధంగా ఉన్నారు. అయినా కేంద్రం పట్టించుకోలేదు. అన్నిరకాలుగా అర్హతలున్నా తెలంగాణను విస్మరించడం సరికాదు. ఇలాంటి రాజకీయ ప్రేరేపిత నిర్ణయాలు దేశ పారిశ్రామికాభివృద్ధికి మంచిది కాదు. నిర్ణయాన్ని మరోసారి పునఃపరిశీలించాల్సిన అవసరముంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జోక్యం చేసుకుని తెలంగాణకు న్యాయం జరిగేలా చొరవ చూపాలి" అని మంత్రి శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు.

**'ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ-2025' జాబితాలో శ్రీధర్‌బాబుకు చోటు**

మంత్రి శ్రీధర్‌బాబుకు అరుదైన గౌరవం దక్కింది. 'అనలిటిక్స్ ఇండియా' మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన 'ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ-2025' జాబితాలో ఆయనకు చోటు లభించింది. సమర్థ నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమిస్తూ.. భారత్‌ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించారు. విధాన రూపకర్తల విభాగంలో శ్రీధర్‌బాబును ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ.. "ఇది నా ఒక్కడికి లభించిన గుర్తింపు కాదు. యావత్తు తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం. సమ్మిళిత వృద్ధి, మెరుగైన జీవితాలను అందించేందుకు ఏఐని వినియోగించాలన్న మా ప్రభుత్వ సుదూర దృష్టికి ఇది నిదర్శనం. సీఎం రేవంత్‌రెడ్డి ప్రోత్సాహంతోనే ఈ జాబితాలో చోటు దక్కింది" అని పేర్కొన్నారు.

# యుద్ధానికి వెళుతున్నారా..

చెరువుల్లో ఆక్రమణల తొలగింపు... ప్రభుత్వ స్థలాల పరిరక్షణ నేపథ్యంలో ప్రజలను ఎందుకు ఇబ్బంది పెడతారు... చర్యలు తీసుకునే సమయంలో హడావుడి లేకుండా నెమ్మదిగా పనిచేసుకోలేరా అంటూ బుధవారం హైకోర్టు హైడ్రాను ప్రశ్నించింది. 'ఎలా పడితే అలా వెళతారా? హైడ్రా వాహనాలకు ఆ అసహజ రంగులెందుకు? మీరేమైనా యుద్ధానికి వెళుతున్నారా' అని నిలదీసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలో తమ్మిడిగుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో ప్రైవేటు వ్యక్తులకు చెందిన స్థలంలో చెరువు పునరుద్ధరణ పనులపై యథాతథస్థితి కొనసాగించాలన్న ఉత్తర్వులను ఉల్లంఘించి హైడ్రా పనులు కొనసాగించడాన్ని సవాలు చేస్తూ ఎస్.వెంకటేశ్వరరావు దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌తోపాటు, రిట్ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. ఇరుపక్షాలు యథాతథస్థితి కొనసాగించాలని న్యాయస్థానం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైడ్రా ఉల్లంఘించి కోర్టు ధిక్కరణకు పాలడ్పిందని పిటిషనర్ న్యాయవాది తరుణ్ జి.రెడ్డి వివరించారు. పిటిషనర్‌కు చెందిన స్థలం

6 ఎకరాల్లో ఎలాంటి పనులు చేపట్టబోమని, మిగిలిన ప్రాంతంలో పనులు చేపట్టడానికి అనుమతించాలని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. "కోర్టు ఉత్తర్వుల అమలుపై అధికారులకు లెక్క లేదు. ఏదో ఒక రోజు కోర్టు ఉత్తర్వులంటే ఏమిటో రుచి చూపిస్తాం. కోర్టుకు ఉన్న అధికారం ఏమిటో అప్పుడు తెలుస్తుంది. హైడ్రా కమిషనర్‌కు కూడా కోర్టు ఉత్తర్వుల ప్రాధాన్యం తెలుసు" అని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.

**ఎన్నేళ్లు ఇలా వివాదాలతో కొనసాగిస్తారు?**

"ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలంటూ హైడ్రా కూల్చివేతలు చేపడుతోంది. ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాకాకుండా ఎన్నేళ్లు ఇలా వివాదాలతో కొనసాగిస్తారు? ఒకవేళ ఎఫ్‌టీఎల్‌లో

ప్రైవేటు పట్టా భూమి ఉంటే భూసేకరణ చట్టం ద్వారా సేకరించాలి. అలా చేస్తే వివాదాలకు తెరపడుతుంది" అని న్యాయస్థానం సూచించింది. విచారణ సోమవారానికి వాయిదా పడింది.

# పరిశ్రమల తనిఖీలకు ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ

- మొదటి పేజి తరువాయి

సచివాలయంలో బుధవారం ఆమె సమీక్షించారు. పీసీబీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసలు అనుమతులే లేని, అనుమతుల గడువు ముగిసిన పరిశ్రమల్ని ఎన్నిసార్లు తనిఖీ చేశారు. స్థానికంగా భూగర్భజలాల కాలుష్యంపై ఏం చర్యలు తీసుకున్నారు..' అంటూ అధికారుల్ని ప్రశ్నించారు. 'ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలను జనావాసాలున్న చోటు నుంచి తరలించాలి. ఔటర్ రింగు రోడ్డు అవతలనే ఫార్మా కంపెనీలు ఉండాలని సీఎం చెప్పారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలి' అని మంత్రి ఆదేశించారు. 'చౌటుప్పల్ ప్రాంతం నుంచి వాయు, నీటి కాలుష్యంపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై కఠినంగా ఉంటాం. సిగాచి ఘటన తర్వాత కంపెనీల్లో మరింత భద్రత అవసరం ఉందన్న విషయాన్ని అధికారులు గుర్తించాలి' అని మంత్రి సురేఖ సూచించారు. అటవీ, పర్యావరణ శాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీం, పీసీబీ సభ్యకార్యదర్శి రవి, చీఫ్ ఇంజినీర్ రఘుతో పాటు పోచంపల్లి, చౌటుప్పల్, చిట్యాల నుంచి పరిశ్రల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 35 గేట్లు ఎత్తి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాలువలకు 5 వేల క్యూసెక్కుల మేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజికి దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తక్షణం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

**వరద నీటిని సద్వినియోగం చేయండి**

ఎగువ నుంచి వస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేలా రోజుకు నాలుగు టీఎంసీల చొప్పున తరలించి సోమశిల, కండలేరు ప్రాజెక్టులను నింపాలని సీఎం ఆదేశించారు. వరద నీటిని వృథాగా సముద్రంలోకి పోనీయకుండా సద్వినియోగం చేసుకునేలా సమర్థ నీటి నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. మైలవరం సహా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం బుడమేరు, వెలగలేరులకు పెద్ద ఎత్తున వస్తోందని.. ఈ నీరు కృష్ణా నదిలోకి డిశ్చార్జి చేస్తున్నట్టు తెలిపారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు వివరించారు. వరద నిర్వహణా పనుల్లో భాగంగా రూ.40 కోట్లతో బుడమేరు- వెలగలేరు యూటీ

నిర్మాణాన్ని చేపట్టేందుకు ముఖ్యమంత్రి అనుమతి మంజూరు చేశారు.

**గండ్లు పడకుండా గట్లు పటిష్ట పర్చాలి**

మరోవైపు భారీవర్షం కారణంగా కొండవీటి వాగు, పాల వాగులకు వస్తున్న నీటిని కృష్ణా నదిలోకి నాలుగు పంపుల ద్వారా నీటిని ఎత్తి పోస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వర్షకాల సీజన్ లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలువల్లో నీటి ప్రవాహాలు సక్రమంగా వెళ్లేందుకు వీలుగా గుర్రపు డెక్క, తూడును తొలగించాలని ముఖ్యమంత్రి జలవనరులశాఖ అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే కాలువలు, చెరువులకు గండ్లు పడకుండా గట్లను పటిష్టం చేయాలని సీఎం సూచించారు. జిల్లాల్లో వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు కూడా అప్రమత్తంగా ఉండి రైతులకు తక్షణ సమాచారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు.

భారీ వర్షాల నేపథ్యంలో భూగర్భ జలాలను రీఛార్జి చేసేలా నిర్మాణాలను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పంచాయతీరాజ్, అటవీశాఖ అధికారులు ఆయా ట్రెంచ్ లను ఎక్కడెక్కడ చేపట్టాలో ప్రణాళిక చేసుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ట్రెంచ్ లను తవ్వేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

## రీపోలింగ్ ను బహిష్కరిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

మేరకు ఈరోజు ఉప ఎన్నిక జరుగుతోంది. ఈ సందర్భంగా వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.రీపోలింగ్ ను తాము బహిష్కరిస్తున్నామని అవినాశ్ తెలిపారు. అన్ని పోలింగ్ బూత్ లలో అవకతవకలు జరిగిన విషయాన్ని నిన్న రాష్ట్ర ప్రజలందరూ చూశారని... కానీ రెండు బూత్ లలో మాత్రమే రీపోలింగ్ నిర్వహిస్తున్నారని విమర్శించారు. కంటితుడుపు చర్యగా రీపోలింగ్ నిర్వహిస్తున్నారని అన్నారు. పులివెందులలో సరికొత్త సంస్కృతిని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చారని మండిపడ్డారు. కేంద్ర బలగాలతో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. రీపోలింగ్ అనేది ఒక డ్రామా అని విమర్శించారు. మొత్తం 15 బూత్ లలో దొంగ ఓట్లు వేశారని తెలిపారు. ఇతర నియోజకవర్గాల నుంచి వచ్చిన టీడీపీ కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల నుంచి స్లిప్ లు తీసుకుని వెళ్లి వాళ్లే ఓటు వేశారని ఆరోపించారు.

# ఎఫ్ఎల్ఎన్ టిఎల్ఎం మేళను సందర్శించిన, డీఈవో రాధా కిషన్





**ఆగస్టు 13 (సీ కే న్యూస్) చేగుంట**
చేగుంట మండల్ మాడల్ స్కూల్లో బుధవారం నాడు, ఎఫ్ ఎల్ ఎన్, టి ఎల్ ఎం మేళాను సందర్శించిన డీఈవో రాధా కిషన్.

చేగుంట మోడల్ స్కూల్లో నిర్వహించినటువంటి టిఎల్ఎం మేళాను సందర్శించిన డీఈవో ఈ కార్యక్రమంలో డిఇఓ రాధాకిషన్ మాట్లాడుతూ బోధనోపకరణాలను ఉపయోగించడం వల్ల విద్యార్థులకు సులువుగా అర్థమవుతుందని, విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీయడానికి, ఉపయోగపడతాయని, విద్యార్థులలో జిజ్ఞాసను పెంపొందిస్తుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ, పీజీహెచ్ఎం లతాంబరావు, వివిధ సంఘాల మండల బాధ్యులు మనోహర్రావు, నాగరాజు, మణిరామ్, వెంకటేష్, నరసింహారావు, మల్లికార్జున్, తిరుపతి రెడ్డి, బాల పోచయ్య, నగేష్, పెంటా గౌడ్, రాజశేఖర్, మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 212 బెటాలియన్ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగ" ప్రచార కార్యక్రమం.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 13,**,"హర్ ఘర్ తిరంగ" ప్రచారాన్ని 212 బెటాలియన్ ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. స్థానిక గ్రామస్తులు ,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఎటపాక ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థుల ఐక్యత, దేశభక్తి మరియు జాతీయ గర్వాన్ని పెంపొందించడం ఈ ప్రచారం యొక్క లక్ష్యం.

ఈ సందర్భంగా నిర్వహించిన భారీ జెండా మార్చ్ ర్యాలీలో 212 ,141 బిఎన్ సిఆర్పిఎఫ్, సివిల్/ట్రాఫిక్ పోలీసులు, గ్రామస్తులు ఎయుపిఎస్, కూనవరం బాలికల స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ వేడుకలు ఎంఆర్ఓ కార్యాలయం నుండి ఏటపాక భారీ ర్యాలీ నిర్వహించారు. అదే ఉత్సాహంతో ఏటపాక నుండి భద్రాచలం వరకు బైక్ ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం వైభవాన్ని దేశభక్తి ఉత్సాహాన్ని పెంచింది. స్థానిక దుకాణాలు ఇళ్లపై త్రివర్ణాలను ఎగురవేశారు, ఈ ప్రాంతంలో దేశభక్తి యొక్క పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన సెల్ఫీ పాయింట్లు కూడా ప్రజలకు ఆకర్షణ కేంద్రంగా మారాయి, ఇక్కడ చాలా మంది ఈ ప్రత్యేక దినోత్సవాన్ని కెమెరాలో బంధించారు. ఈ కార్యక్రమాన్ని 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ ప్రారంభించారు. ఈ సందర్భంగా, సెకండ్ కమాండ్ ఆఫీసర్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ అజయ్ ప్రతాప్ సింగ్బీ డిప్యూటీ కమాండెంట్ గౌరవ్ శర్మబీ ఇతర అధికారులు, సబార్డినేట్ అధికారులు మరియు జవాన్లు పాల్గొన్నారు. భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. సాధారణ ప్రజల చురుకైన భాగస్వామ్యం మరియు దేశభక్తి ప్రదర్శనలు ఈ కార్యక్రమాన్ని చాలా విజయవంతం చిరస్మరణీయంగా మార్చాయి.

# జ్యువెలరీ షాప్ యజమానులు తమ దుకాణాలు, పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసుకోవాలి.

- తమ వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.
- ఎస్పీ రోహిత్ రాజు.
- జిల్లా వ్యాప్తంగా ఉన్న జ్యువెలరీ వ్యాపారస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 13,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఉన్న జ్యువెలరీ షాప్ యజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల జ్యువెలరీ షాపుల యజమానులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వారికి పలు సూచనలు చేశారు. బంగారు నగల దుకాణాల యజమానులు వారి దుకాణాలలో మరియు పరిసర ప్రాంతాల్లో పకడ్బందీగా సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన నిందితుల వద్ద నుండి ఆభరణాలను కొనుగోలు చేయకూడదని, ఎవరైనా దొంగసొత్తును కొనుగోలు చేస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వ్యాపారస్తులు దొంగతనాలు జరగకుండా అరికట్టడాని కి పోలీసు వారు సూచనలను పాటిస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. బంగారు నగలు వ్యాపారస్తులు తమ దుకాణాల పరిసరాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.తమ తమ దుకాణాలలో పనిచేసే వ్యక్తుల గురించి,వారి ప్రవర్తన గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వారిని పనిలో పెట్టుకోవాలని సూచించారు.తమ దుకాణాల చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే వారి కదలికలపై కూడా సరైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎక్కువ మొత్తంలో బంగారు ఆభరణాలను తమ దుకాణాల లో ఉంచవలసి వచ్చినప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.తమ వ్యాపార సముదాయాల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో గస్తీని పెంచుకోవాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో జరిగిన పలు దొంగతనాల కేసుల్లో సీసీటీవీ కెమెరాల ఆధారంగా మరియు పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఆధారంగా నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేకూర్చడం జరిగిందని అన్నారు. దొంగతనాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోలీసు వారికి సహకరించాలని కోరారు.అనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న బంగారు నగల దుకాణాల యజమానుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పి చంద్ర భాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,సీసిఎస్ సీఐ రమాకాంత్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,3టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైస్ గ్రాండ్ రెస్టారెంట్లో మరోసారి కుళ్లిపోయిన బిర్యాని..





- రెస్టారెంట్ లో కుళ్ళిపోయిన బిర్యాని పెడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- కొత్తగూడెం జిల్లాలో ఆహారతానిఖీ ఎక్కడ ?
- కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు
- జిల్లా లో జాడ లేని ఆహార తనిఖీ అధికారులు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గ్రాండ్ రైస్ హొటల్ నిర్వాహకులు.
- ఎటువంటి అనుమతులు లేని ఈ రెస్టారెంట్ కి అండగా నిలిచేది ఎవరు ?

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్ట్ 13,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైస్ గ్రాండ్ హొటల్ మాయాజాలం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హొటల్ నిర్వాహకులు.రోజు రోజుకి కలుషిత మైన ఆహారం పెడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైనం ఎన్నిసార్లు ఈ సంఘటన జరిగిన పట్టించుకోని ఆహార తనిఖీ అధికారులు .అసలు భద్రాద్రి జిల్లాలో ఆహారతానిఖీకి అధికారులు లేకపోవడం రెస్టారెంట్లకు ఆడిందే ఆట పాడిందే పాటగా మూడు పువ్వులు ఆరుకాయలుగా వారి వ్యాపారాలు కొనసాగుతున్నవి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీకి ఆయువుపట్టు ఏజెన్సీలో రోడ్లు ఆక్రమించి నిర్వహిస్తున్న హొటల్స్ పై అధికారుల చర్యలేవి. అడిగితే ప్రశ్నించే వ్యక్తులపై తిరుగుబాటు చేస్తున్న హొటల్ నిర్వాహకులు , కలుషితమైన ఆహారం పెడుతూ ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారు మంగళవారం రోజు పాల్వంచకు చెందిన ముగ్గురు స్నేహితులు రైస్ గ్రాండ్ హొటల్లో బిర్యాని రుచికరంగా ఉంటుందని తినడానికి వచ్చిన వారికి చేదు అనుభవం ఎదురయింది .కుళ్ళిపోయిన బిర్యానీ పెట్టారు. ఇదేమిటని ప్రశ్నించగా మీరు ఎవరికి చెప్పవద్దు అంటూ బేరసారాలకు దిగుతూ పది వేలు లేదా ఇరవై వేలు ఇస్తామని బిర్యాని తిన్న వ్యక్తులతోటి బ్యారసారాలు ఆడినట్టు బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తెలియజేస్తున్నారు. ఈ సంఘటనతో బిర్యాని ప్రియులు ఉలిక్కి పడ్డారు మూడు నెలల క్రితం జరిగిన సంఘటన మరువక ముందే అదే హొటల్లో మరో సంఘటన చోటు చేసుకుంది బిర్యాని ప్రియులు విసిగెత్తిపోతున్నారు. మున్సిపాలిటీ అధికారులు కానీ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అనుమతులు లేని ఇటువంటి రెస్టారెంట్లను మూసివేయాల్సిందిగా పలు ప్రజలు కోరుతున్నారు వీరికి అండగా కొందరు రాజకీయ నాయకులు ఉండి వారికి ఎటువంటి అవసరం ఉన్న అవసరాలు తీరుస్తూ ఇటువంటి అక్రమ రెస్టారెంట్ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారు ఇప్పటికైనా వారు మేల్కొని అనుమతులు లేని రెస్టారెంట్లకు వత్తాసు పలకకుండా ప్రజలకు అండదండలుగా నిలవాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, ఇదేమిటని ప్రశ్నించినందుకు మమ్ములను బెదిరిస్తున్నారు మంగళవారం రోజు జరిగిన సంఘటన హాస్పిటల్ లో ఉండటం వలన మేము బుధవారం రెస్టారెంట్లు వచ్చి అందరికీ పత్రిక సమూహంగా తెలియజేస్తున్నాము. ఫుడ్ ఇన్స్పెక్టర్ కి మంగళవారమే మేము తెలియజేసినప్పటికీ వారు బుధవారం రావడం ఏంటో అర్థం కాని పరిస్థితి ఉంది. మంగళవారమే వస్తే ఫుడ్డు పాయిజన్ ఏ విధంగా అయిందో వాళ్లు పరిశీలించేవారు మరి బుధవారం రావడం లో ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి ఇటువంటి అక్రమ రెస్టారెంట్లకు అండగా నిలుస్తున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెస్టారెంట్ కి వెళ్ళిన ముగ్గురిలో ఒక అతను గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. గవర్నమెంట్ వారు ఫుడ్ పాయిజన్ అని రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. ఈ అంశమై బాధితులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.

# వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో చిన్నారులకు చేయూత.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 13,** వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుంచి భద్రాచలంలో శిశు మందిర్ లో చదువుతున్నటువంటి గిరిజన చిన్నారులు. సోయం భవ్య శ్రీ, భాను శ్రీ ఈ చిన్నారులకి చదువుకునే అవసరార్థం ఒక సంవత్సరం ఖర్చు కి రూ,, 17 వేల రూపాయలు అందజేశారు. వీళ్ళది స్వగ్రామం చెలిమెల గ్రామం చర్ల మండలం తండ్రి లేక ముగ్గురు ఆడపిల్లల తోని ఒక అబ్బాయి తోని ఇబ్బంది పడుతున్న తల్లిని చూసి వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ చెప్పగా హైదరాబాద్ కు చెందిన పెద్దాడ హితనంద్ ద్వారా తుమ్మలపల్లి. స్ఫూర్తి ఆడపిల్లల్ని చదివించడానికి ముందుకు వచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్య గీత మాత ఆ విద్యార్థుల కొరకు ఇచ్చిన ధనాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి స్ఫూర్తి కి ధన్యవాదాలు తెలిపారు, ఇంత చిన్న వయసులోనే ఇలాంటి ఆలోచన గొప్ప విశేషం అని అభినందించారు, ఈ యొక్క కార్యక్రమం లో వనవాసి కళ్యాణ పరిషత్ ప్రాంత సహ మహిళా ప్రముఖ పెద్దాడ ఆశాలత. సరస్వతీ శిశు మందిర్ ప్రధాన ఉపాధ్యాయురాలు గీత, సూర్యనారాయణ, సింధు మాతాజీ, దుర్గ భవాని, సత్యనారాయణ, కడాలి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండలం కుమ్మరి సంఘం అధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటేశం ఎన్నిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నందు యాదాద్రి జిల్లా కన్వీనర్ ధర్పల్లి ప్రవీణ్ కుమార్,కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ ఆధ్వర్యం లో, వలిగొండ మండల కుమ్మర సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటేశం గ్రామం లింగరాజు పల్లి,ఉపాధ్యక్షులుగా బేతాళ మల్లేష్ కంచనపల్లి ఓరుగంటి సాయి కిరణ్ గ్రామ అరూరు, గంగదారి నరసింహ పైల్వాన్ పురం,ప్రధాన కార్యదర్శులుగా ఆరూరు వెంకటేశం,చిత్తాపురం మహేష్ నాగారం, సహాయ కార్యదర్శిలుగా దొడ్డారపు పరుశురాములు కేర్చుపల్లి,మాదుగుల దానయ్య వర్క్ పల్లి, గంగాధరి విక్రమ్ వలిగొండ, కోశాధికారిగా నాన్న %శీ%చర్ల ఆంజనేయులు వలిగొండ, వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది, అధ్యక్షులు బొడ్డు పెల్లి వెంకటేశం మీడియాతో మాట్లాడుతూ, ఇందుకు సహకరించిన గంగ దారి జంగయ్య. గంగాధర్ దయాకర్ నానంచర్ల రమేష్ పాలేర్ల మహేష్ కు వలిగొండ టౌన్ కమిటీ వాళ్లకు మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మన కుమ్మరి కులస్తులందరికీ ఈ ఎన్నిక విజయవంతం చేసినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని కమిటీ సభ్యులతో కలిసి అభివృద్ధి కొనసాగిస్తానని మాట్లాడినారు.

# భక్తిశ్రద్ధలతో బోనమెత్తిన ఆడపడుచులు.

కాకరవాయి గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ పండుగ.



**సీకే న్యూస్,తిరుమలాయపాలెం** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనం బో నాల పండుగ...ఈ పండుగను బుధవారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో ఘనంగా భక్తీ శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఉద యం నుంచి మహిళలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు చేపట్టి గ్రామంలో ప్రతీ ఇంటిలోని ఆడపడుచులు యువతులు చిన్నాపెద్ద తేడా లేకుండా ప్రధానవీధుల గుండా డప్పుచప్పుళ్లతో భాజాభజంత్రీలతో పోతరాజుల ఆటపాటలతో గ్రామదేవత ముత్యాలమ్మ ఆలయానికి చేరుకుని భక్తితో మొక్కులు మొక్కి నైవేద్యాలను సమర్పించారు.ప్రజలు పాడి పంటలతో చల్లంగా ఉం డాలని మేకలు, కోళ్లను గ్రామ దేవతలకు బలిచ్చారు. ప్రజలకు వర్షాకాలం లో ఎలాంటి అంటు వ్యాధులు ప్రబలకుండా పిల్లపాపలతో చల్లంగా ఉం డాలని వేడుకున్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండే వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత.





● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 13,** విద్యార్థులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండే వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం బూర్గంపాడు మండలం లోని తెలంగాణ గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల మరియు వసతి గృహమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వస్తే గృహంలో గదులు తనిఖీ చేసి, గదుల పరిశుభ్రత, గాలి ప్రసరణ, త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ సదుపాయాలు వంటి మౌలిక వసతులు పరిశీలించారు. అనంతరం వంటగది, భోజనశాల, మరుగుదొడ్లు పరిశీలించి వాటి పరిశుభ్రతను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినిలతో మమేకమై మాట్లాడుతూ మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? వంటి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.

భోజనశాలలో విద్యార్థులకు వడ్డించటానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన సరఫరా విధానం, పరిశుభ్రత ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. భోజనం సరఫరాలో లోపాలు లేకుండా చూడాలని, పోషక విలువలతో కూడిన ఆహారమే అందించాలని వంట సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినిల కు నాణ్యమైన విద్యతోపాటు సరైన సదుపాయాలు శుభ్రమైన వసతి, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం ద్వారా మాత్రమే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని అన్నారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో మునగ, కరివేపాకు, నిమ్మ గడ్డి వంటి ఉపయోగకరమైన మొక్కలను నాటించి, వాటిని విద్యార్థినులు స్వయంగా సంరక్షించేలా ప్రోత్సహించాలని సూచించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టం రైతు చుట్టం కావాలి, చేగుంట రైతు వేదికలో సాగు న్యాయ యాత్ర,





**ఆగష్టు 13 (సీ కే న్యూస్) చేగుంట:**సాగు న్యాయ యాత్రలో భాగంగా, బుధవారం నాడు మెదక్ జిల్లా చేగుంట మండలంలోని రైతు వేదిక వద్ద, రైతులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు శ్రీ భూమి సునీల్, అధ్యక్షత. నిర్వహిస్తూ

ఈ సమావేశాన్ని లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో "రైతులకు చట్టాలను చుట్టాలు చేయడం" అనే లక్ష్యంతో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్నారు:

శ్రీ భూమి సునీల్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు
శ్రీ హరి వెంకట ప్రసాద్, ఓఎస్డీ (రైతు కమిషన్ చైర్మన్ కి)
శ్రీ గున్న రాజేందర్ రెడ్డి, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్
లీఫ్స్ సంస్థ ప్రతినిధులు / న్యాయవాదులు :
జీవన్, అభిలాష్, మల్లేశ్, ప్రవీణ్,సందీపు,

ఈ సందర్భంగా శ్రీ భూమి సునీల్ రైతులతో 6 కీలక అంశాలపై చర్చించారు:

1. భూమి సమస్యలు
2. విత్తనం
3. సాగునీటి సమస్యలు
4. పంట రుణాలు
5. పంటల బీమా
6. మార్కెట్ సంబంధిత సమస్యలు

%-% వాటిపై ఉన్న చట్టపరమైన వివరాలను సూటిగా, స్పష్టంగా అందించారు.
రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు,
ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా చేగుంట వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, చేగుంట మండల్ తహసీల్దార్ (ఎమ్మార్వో) శ్రీకాంత్, మండలం లోని ఏఈఓ మాధవి, ఏఈఓ భూపాల్, అధికారులు, చేగుంట మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం అధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటేశం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నందు యాదాద్రి జిల్లా కన్వీనర్ ధర్పల్లి ప్రవీణ్ కుమార్,కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ ఆధ్వర్యం లో, వలిగొండ మండల కుమ్మర సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటేశం గ్రామం లింగరాజు పల్లి,ఉపాధ్యక్షులుగా బేతాళ మల్లేష్ కంచనపల్లి ఓరుగంటి సాయి కిరణ్ గ్రామ అరూరు, గంగదారి నరసింహ పైల్వాన్ పురం,ప్రధాన కార్యదర్శులుగా ఆరూరు వెంకటేశం,చిత్తాపురం మహేష్ నాగారం, సహాయ కార్యదర్శిలుగా దొడ్డారపు పరుశురాములు కేర్చుపల్లి,మాడుగుల దానయ్య వర్క్ పల్లి, గంగాధరి విక్రమ్ వలిగొండ, కోశాధికారిగా నాన్న %శీ%చర్ల ఆంజనేయులు వలిగొండ, వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది, అధ్యక్షులు బొడ్డు పెల్లి వెంకటేశం మీడియాతో మాట్లాడుతూ, ఇందుకు సహకరించిన గంగ దారి జంగయ్య. గంగాధర్ దయాకర్ నానంచర్ల రమేష్ పాలేర్ల మహేష్ కు వలిగొండ టౌన్ కమిటీ వాళ్లకు మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మన కుమ్మరి కులస్తులందరికీ ఈ ఎన్నిక విజయవంతం చేసినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని కమిటీ సభ్యులతో కలిసి అభివృద్ధి కొనసాగిస్తానని మాట్లాడినారు.



**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సికె న్యూస్ ప్రతినిధి**

నియోజకవర్గం నా గలిగిద్ద మండలం శాంతినగర్ గ్రామపంచాయతీ పరిధిలోని మున్యా నాయక్ తండాను సబ్ కలెక్టర్ ఎన్.ఉమా హారతి పరిశీలించారు. ఇటీవల తండాకు చెందిన గర్భిణి కౌసల్య బాయి రోడ్డు సౌకర్యం లేక అంబులెన్స్ రాకపోవడంతో ప్రసూతి కోసం అవస్థలు పడిన విషయం తెలిసిందే. ఈ మేరకు సబ్ కలెక్టర్ అధికార యంత్రాంగంతో తండాను సందర్శించారు. తండాకు వెళ్లే రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. ఆమె వెంట తహశీల్దార్ శివకృష్ణ, ఎంపీడీవో మహేశ్, ఎస్ఐ రామకృష్ణ ఉన్నారు.

## నూతన వరుడు రవీంద్రబాబు ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**తల్లాడ,ఆగష్టు, 13 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు పద్మావతి దంపతుల కుమారుడు నూతన వరుడు రవీంద్రబాబును సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాప సుధాకర్, నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, దీవెల కృష్ణయ్య, అన్నారూగూడెం మాజీ ఎంపీటీసీ జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అడప అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మట్టా రాగమయికి ఆహ్వాన పత్రిక అందించిన రేగళ్ల శ్రీనివాసరావు..



**తల్లాడ ఆగష్టు 13 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు తల్లాడ మండలంలోని గంగదేవి పాడు గ్రామానికి చెందిన రేగళ్ల శ్రీనివాసరావు ఆహ్వాన పత్రికను అందించారు. ఖమ్మంలోని అర్క హాస్పిటల్ నిర్వాహకులు కుసుమరాజు రవికుమార్, మాలతి దంపతుల నూతన గృహప్రవేశము, శ్రీ లక్ష్మీ సాయి ప్రణీత, శ్రీకృతి ఓనీల అలంకరణ వేడుక 17వ తేదీన ఖమ్మంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆయన ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా తప్పకుండా హాజరవుతారని ఎమ్మెల్యే తెలపటంతో ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ చైతన్య స్కూల్, ఖమ్మం 1 బ్రాంచ్ "రైజింగ్ ఇండియా" కార్యక్రమం








**సి కె న్యూస్ ప్రతినిధి:**శ్రీ చైతన్య స్కూల్, ఖమ్మం 1 బ్రాంచ్ ఆగస్టు 13, 2025న "రైజింగ్ ఇండియా" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 20 సంవత్సరాలు భారత సైన్యంలో సేవలందించిన మాజీ ఆర్మీ సిబ్బంది అశోక్ బండారి హాజరై విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సంస్థ చైర్మన్ శ్రీధర్ , డైరెక్టర్ శ్రీ విద్య, డీజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నివేదితా , వైస్ ప్రిన్సిపాల్ శశాంక్ యాచమనేని, డీన్ చంద్రశేఖర్ పాల్గొని విద్యార్థులకు "రైజింగ్ ఇండియా" యొక్క ప్రాధాన్యం మరియు భారతదేశాన్ని ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో యువత పాత్ర గురించి విలువైన సందేశాలు అందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

● అన్నారుగూడెంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్..



**తల్లాడ ఆగష్టు 13 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సూచించారు. బుధవారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఈసారి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని నినాదాలు చేయడంతో ఆ దిశగా కార్యకర్తలు పనిచేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మల్లికార్జున్ దంపతులతో ఆమె కొద్దిసేపు మాట్లాడారు. గ్రామంలో నెలకొని ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని తుమ్మలపల్లి రమేష్, ఆపతి రామయ్య వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, అడపా అనిల్ చౌదరి, గణేశుల రవి, తూము వీరభద్రరావు, దుగ్గినేని గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి ఏన్కూరు/తల్లాడ, ఆగస్టు -13:** పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

బుధవారం ఏన్కూరు, తల్లాడ మండలాల తహసిల్దార్ కార్యాలయాలు, ఏన్కూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో డైనింగ్ హాలు, కిచెన్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిల్లల



ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని అన్నారు.
అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తహసీల్దార్లు సిహెచ్. శేషగిరిరావు,



వి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అడవులను సంరక్షించుకుంటూనే అభివృద్ధి పనులు చేపట్టాలి...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- నెల రోజులలో డొంక రోడ్లు పూర్తి స్థాయిలో మంజూరు
- గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- పోడు భూములలో గిరిజన రైతులు ఆయిల్ పామ్ పంట పండించాలి
- రఘునాథపాలెం మండలం దొనబండ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -13:** అడవులను సంరక్షించుకుంటూనే ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంత్రివర్యులు రఘునాథపాలెం మండలం దొనబండ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక సమావేశం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కరిస్తామని అన్నారు.

గ్రామంలో అవసరమైన డొంక రోడ్లను నెల రోజుల్లో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సొంత జాగా ఉండి గుడిసెల్లో, వర్షాలకు కురుస్తున్న ఇండ్లలో ఉంటున్న నిరుపేదలకు, తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.

ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం నడుచుకోవాలని అన్నారు. కొత్తగా అడవుల ఆక్రమణకు ఎవరు పాల్పడటానికి వీలు లేదని అన్నారు. గిరిజన రైతులు పోడు భూములలో ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు.

రఘునాథపాలెం మండలంలో మంచి విద్య అందించే ప్రముఖ విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధికారులు మానవీయ కోణంలో ఆలోచిస్తూ పేదల జీవితాల కోసం పని చేయాలని అన్నారు. 3 నెలల కాలంలో 30 కోట్లతో రోడ్లు నిర్మించామని అన్నారు.

అడవుల నరికి వేతకు తాను వ్యతిరేకమని, అడవి ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. అడవుల నరికివేత వల్ల గ్రామాలలో కోతుల సమస్య పెరిగి పోయిందని అన్నారు. భూమి మీద అందరం బ్రతకాలని అన్నారు.

ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందించిన పొలాలలో ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. బుగ్గ వాగు నుంచి కూడా మండలంలో 30 చెరువులు నింపేలా చర్యలు చేపడతామని అన్నారు. ఆయిల్ పామ్ పంటతో అంతర్ పంటలను వేసుకొని ఆదాయం సంపాదించుకోవచ్చని అన్నారు. పేద ప్రజలకు రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2 కోట్ల రూపాయలతో దొనబండ నుంచి గణేశ్వరం వరకు రోడ్డు నిర్మాణం చేయడం వల్ల ఖమ్మం నగరం మరింత దగ్గర అవుతుందని అన్నారు. అటవీ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

3 నెలల కాలంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఉన్న భూ సమస్యలను ఐటిడీఏ, రెవెన్యూ, అటవీ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, ఖమ్మం ఆర్డిఓ నరసింహా రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం లో ఘనంగా బోనాల పండుగ.

**గ్రామదేవతకు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఓరా వెంకటేశ్వరావు ఘనంగా పూజలు.**



**సీ కె న్యూస్,తిరుమలాయపాలె.**
తెలంగాణ రాష్ట్రంలో ఎంతో పవిత్రంగా భావించే సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాలు మండల పరిధిలోని రఘునాథపాలెం గ్రామంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ మండల కాంగ్రెస్ నాయకులు మత్స్యశాఖ జిల్లా కన్వీనర్ ఓరా వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో తొలిత బొడ్డురాయికి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో అంతా మహిళలు పెద్దలు చిన్నారులు పెద్ద ఎత్తున మేళ్ల తాళాలు మంగళ వాయిద్యాలు తో పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో పవిత్రంగా భావించే బోనాల పండుగను ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో మొదలవుతుందని మండల ప్రజలతోపాటు రఘునాథపాలెం గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ఆగస్టు 27 నుంచి గణేష్ ఉత్సవాలు
- విగ్రహాల ఏర్పాటు సమాచారం తప్పని సరిగా అందించాలి
- గణేష్ ఉత్సవాలు, వినాయక నిమజ్జనం తదితర అంశాలపై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు-13:**
ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డి.ఆర్.ఓ. పద్మశ్రీ లతో కలిసి బుధవారం సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు గణేష్ ఉత్సవాలు ఈ సంవత్సరం జరుగనున్నాయని, ఆ రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

గణేష్ మండపాల వారు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా అందరూ గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గణేష్ మండపాలకు ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేస్తుందని, జియో కో-ఆర్డినేట్స్ తో సహా మండపాల వివరాలు అందించాలని అన్నారు.

గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో పెట్టుకోవాలని, త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు, మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో అవసరమైన మేర క్రేన్లు, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని అన్నారు. నిమజ్జనం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అగ్ని మాపక వాహనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం జరిగే రోజు లిక్కర్ షాప్ లు మూసి వేయాలని అన్నారు.

జిల్లాలోని డి.ఎల్.పి.ఓ లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన ప్రత్యేక పారిశుధ్య చర్యల గురించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేలా చూడాలని అదనపు కలెక్టర్ అన్నారు.

గత ఏడాది మట్టి విగ్రహాలను ప్రోత్సహించిన విధానం ఈ సంవత్సరం కూడా కొనసాగుతుందని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.....

- అనుదీప్ దురిశెట్టి
- ఆకస్మిక వరదల సమయంలో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం
- అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- తిరుమలాయపాలెం మండలంలోని రాకాసి తండా వద్ద ఆకేరు నది వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -13:**
రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.

వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఆజ్మీరతండా శివారు, రాకాసితండా సమీపంలోని ఆకేరు నది పై నిర్మించిన అక్విడెక్ట్ బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భారీ వర్షాలకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా లోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ జిల్లాలు వరంగల్, మహబూబాబాద్ లోని అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ స్పష్టంగా తెలిపారు.

వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.

కలెక్టర్ వెంట పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ వివాదం

- పరిహారం లేక భూములివ్వబోమన్న నిర్వాసితులు
- ఎస్టీ కమిషన్ ముందు బాధితుల వినతి
- నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యల భరోసా
- ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ స్పందన



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం నగరంలోని మున్నేరు పరివాహ ప్రాంతంలో జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణం కారణంగా భూములు, ప్లాట్లు, ఇండ్లు కోల్పోయే నిర్వాసితులు తమ ఆవేదనను ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు వినతిపత్రం ద్వారా తెలియజేశారు.

బుధవారం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మానికి వచ్చిన హుస్సేన్ నాయక్‌కు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో కలిసి ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్‌లో మున్నేరు బాధితులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ, సుమారు 50 ఎకరాల ప్రైవేటు భూములు, స్థలాలను స్వాధీనం చేసుకోవడానికి రెవెన్యూ శాఖ గుర్తింపు పూర్తి చేసిందని, ఇందులో 250 మందికి పైగా ప్లాట్ యజమానులు, ఇళ్ల యజమానులు ప్రభావితులుగా ఉన్నారని తెలిపారు.

మున్నేరు ఒడ్డున భూముల ప్రస్తుత మార్కెట్ విలువ రూ.3 కోట్ల నుండి రూ.4 కోట్ల వరకు ఉందని, ఆ మేరకు లేదా మూడింతల పరిహారంతోనే భూములు ఇవ్వగలమని స్పష్టం చేశారు. తక్కువ రేటుతో భూములు స్వాధీనం చేసుకోవడం తమ జీవనాధారంపై నేరుగా దాడి అవుతుందని, పరిహారంపై స్పష్టత లేకపోవడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తోందని వాపోయారు.

ప్రజా అవసరాల పేరుతో ప్రభుత్వం బలవంతంగా భూములు తీసుకోవడాన్ని అంగీకరించబోమని, “మా కుటుంబాలను వీధిన పడేస్తారా? చావనైనా చస్తాం, కానీ పరిహారం లేక భూమిలివ్వం” అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తామని, ఇప్పటికే కొందరు యజమానులు స్టే ఆర్డర్లు తెచ్చుకున్నారని వెల్లడించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన హుస్సేన్ నాయక్, నిర్వాసితుల సమస్యలను శ్రద్ధగా విని, తగిన విధంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సన్నీ ఉదయ ప్రతాప్ , నున్న రవికుమార్, రవి రాథోడ్, మందడపు సుబ్బారావు , గల్లా సత్యనారాయణ, మంద సరస్వతి, శ్యామ్ రాథోడ్, మోహన్ రాథోడ్,శామ్ రాథోడ్ , మేకల నాగేంద్ర, తడుపునూరి రవీందర్, వీరవల్లి రాజేషు, దార్ల మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు రాస్తారోకో



**ఆగస్టు 13 ( సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ సమీపంలో గల జూనియర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు రాస్తారోకో చేశారు. జూనియర్ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులు, మాట్లాడుతూ మాకు బస్సు కావాలి, న్యాయం కావాలి డిఎం రావాలి అని చెప్పి నినాదాలు చేస్తూ బస్సు ముందు కూర్చున్నారు. జూనియర్ కాలేజ్ ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ 2009లో స్టార్ట్ అయింది అప్పటినుండి మా పిల్లలకు సమస్యలు ఉన్నాయి. చిన్న,చిన్న పల్లెటూర్ లు అయినటువంటి రెడ్డిపల్లి, అనంతసాగర్, చిన్న శివనూరు, కన్యారం, చందయిపేట, పొలంపల్లి మొదలగు గ్రామాల నుండి నడిచి వస్తారు,. మేము ఆల్రెడీ చెప్పాము మీరు ఆటోలల్లో సేఫ్టీగా కాలేజీకి రమ్మని కానీ ఒకసారి ఆటోలో యాక్సిడెంట్ అయినది,అప్పటినుండి పిల్లల వాళ్ల పేరెంట్స్,ఆటోలో పంపడానికి భయపడుతున్నారు, వీళ్లకు ఆర్టీసీ బస్సు ఒకటే ఆధారం, ఇక్కడికి వచ్చే ఆర్టీసీ బస్సులు,ఒకటి దుబ్బాక , ఒకటి సిద్దిపేట, మెదక్ డిపో కళాశాల కు వస్తాయి. ఈ బస్సులు కూడా మోడల్ స్కూల్ ప్రారంభం అయినప్పటి నుండి వస్తున్నాయి. గత సంవత్సరం నుండి ఇప్పటివరకు జూనియర్ కాలేజీ విద్యార్థుల,విద్యార్థులను, ఎక్కనివ్వడం లేదు. విద్యార్థులు జూనియర్ కాలేజీ దాటి కార్నర్ వరకు వస్తారు, అయినా కూడా ఆర్టీసీ బస్సు వాళ్ళు ఆపకుండా మోడల్ స్కూల్ లోపలికి వెళ్తారు. అక్కడ పిల్లల్ని ఎక్కించుకొని, మా పిల్లలు బస్సు లో,ఎక్కకుండా,ఆపకుండా వెళ్లిపోతాయి, విద్యార్థిని విద్యార్థుల . పిల్లల దగ్గర డబ్బులు ఉండవు ఆధార్ కార్డు మాత్రమే ఉంటదని, వారు కూడ విద్యార్థులు కాబట్టి వారిని కూడా,బస్సు ఎక్కించుకోవాలని కోరారు. ఈ విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థిని విద్యార్థులకు సర్ది చెప్పి, వారికి న్యాయం జరిగేలా చేస్తానని చెప్పి అక్కడ నుండి వారిని పంపించారు.

# విద్యాసంస్థలకు సెలవు ప్రకటన

**ఖమ్మం, ఆగస్టు-13 ( సీ కే న్యూస్)**
భారీ వర్షాల నేపథ్యంలో నేడు (గురువారం) జిల్లాలోని అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్య విద్యాసంస్థలకు జిల్లాలో నెలకొన్న తుఫాను, భారీ వర్ష పరిస్థితుల దృష్ట్యా నేడు (గురువారం) సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇండ్లలోనే ఉండాలని, ఇండ్ల నుండి అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కలెక్టర్ తెలిపారు. వాగులు, వాంకలు దాటడానికి ప్రయత్నించడం చేయవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, నీటి వనరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కలెక్టర్ కోరారు.

## పున్నేపు చరణ్ సాయి మృతి పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీఆర్ ఎస్ నాయకులు తోట రామారావు



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం.....**పున్నేపు చరణ్ సాయి ఆకస్మిక మృతి చెందడం పై జిల్లా బీఆర్ ఎస్ నాయకులు తోట రామారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఎదిగిన కొడుకు, తల్లిదండ్రులకు ఆసరాగా ఉండవలసిన సమయంలో అతని మరణ వార్త ఆ తల్లికి కడుపుకోత మిగిల్చిందని. వారికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటూ వారి పార్థీవ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుపులేటి సత్యం, నాగుల్ మీరా, సీతారాములు, కుమార్ రవి, మోసిన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## గత 8 సంవత్సరాల నుండి అన్నం పౌండేషన్ కు నిత్యం కూరగాయలను అందిస్తున్న తోట రామారావు కు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన అన్నం శ్రీనివాసరావు



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఆగస్టు, 13 2025 :-**
గత 8 సంవత్సరాల నుండి అన్నం పౌండేషన్ కు కూరగాయలను అందిస్తున్న తోట రామారావు కు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన అన్నం శ్రీనివాసరావు. ఈ సందర్భంగా అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి ఉచితంగా కూరగాయలను పంపిణి చేసి మరీ ముఖ్యంగా కరోనా టైం లో తోట రామారావు చేసిన సేవలు చాలా అద్భుతమని ఆ టైంలో అన్నం పౌండేషన్కు ప్రతిరోజు కూరగాయలు ఇచ్చిన ఘనత తోటరామారావు దే ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## మైనారిటీ గురుకుల సెక్రటరీ ని తొలగించాలి

- పాలస్తీనా సంఘీభావ ర్యాలీ లో పాల్గొన్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
- ఎ బి వి పి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు




**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఆగస్టు 13:**
మైనారిటీ గురుకుల సెక్రటరీ సైఫుల్లా ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఎ బి వి పి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ గురుకులాల సెక్రటరీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ మత వ్యాప్తిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.

ఖమ్మం నగరంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, నిషేధిత ఇస్లామిక్ సంస్థల అనుబంధ సంఘాలు,లెఫ్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 7వ తారీఖున సేవ్ గాజా పేరిట నిర్వహించిన ర్యాలీలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, దేశ వ్యతిరేక నినాదాలు చేస్తూ,ఆజాదీ నినాదాలు చేశారని, అటువంటి నిర్వాహకులపై వెంటనే దేశద్రోహ కేసులు పెట్టి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.

స్కూల్ పిల్లలను ఈ సున్నితమైన అంశాలకు సంబంధించిన ర్యాలీ భాగస్వాములను చేసి, పాలస్తీనా జెండాలు పట్టించి దేశ వ్యతిరేక నినాదాలు చేపించడం క్షమించరాని నేరమన్నారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో దేశం యావత్తు భారత ప్రభుత్వంకు, సైన్యముకు మద్దతుగా ఉంటే ఈ సో కాల్డ్ సంఘాలు కనీసం మద్దతు ప్రకటించలేదన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సంబంధిత స్కూల్ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని, వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీ అంశంపై జిల్లా కలెక్టర్ ని, డి ఈ ఓ, పోలీసు కమిషనర్ ని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో
రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వడ్లమూడి గీతాంజలి,
చావా ప్రణీత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి సామల అఖిల్ రెడ్డి, అజయ్,భరత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# విజబుల్ పోలిసింగ్ తో నేరాల నియంత్రణ....క్షేత్రస్థాయిలో రాత్రి గస్తీపై దృష్టి

- రైల్వే స్టేషన్, బస్టాండ్ లో విస్తృత తనిఖీలతో చట్ట వ్యతిరే కార్యాకాలాపాల కట్టడి
- నేర నియత్రణలో భాగంగా హెూటల్స్, లాడ్జీలలో సోదాలు, అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరణ
- గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలు...
- సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు స్థానిక ప్రజలు స్వచ్ఛద్దంగా ముందుకు రావాలని విజ్ఞప్తి
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్..




**సికే న్యూస్ ప్రతినిధి పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ..**నేరాల నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీస్ యంత్రాంగం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.
విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు, దొంగతనాలు నియంత్రణలో వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో గత వారం రోజులుగా పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీస్ గస్తీ పెంచి, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సుమారు 50 హెూటళ్ళు, లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు. గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కట్టడిలో పురోగతి సాధించడం జరిగిందని తెలిపారు.
అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా,పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు.
సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు స్థానిక ప్రజలు స్వచ్ఛద్దంగా ముందుకు రావాలని,వ్యాపారస్తులు ఖచ్చితంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రిజర్వేషన్లకు మతం రంగెందుకు...?

**బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం** : రిజర్వేషన్ల సమస్యకు బిజెపి మతం రంగు ఎందుకు పులుముతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రశ్నించారు. రిజర్వేషన్లను అడ్డుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జనాభా ప్రాతిపదికన బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో దానిని అడ్డుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని దానికి మతం రంగు పూస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తుందన్నారు. ముస్లిం రిజర్వేషన్ ఇప్పుడే కల్పించారా అని సురేష్ ప్రశ్నించారు. మతం మాటున లబ్ది పొందుతున్న బిజెపి మత రాజకీయాలను, మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. కమ్యూనిస్టులను విమర్శించే అర్హత బిజెపి పార్టీకి లేదని కమ్యూనిస్టులవి త్యాగాలైతే బిజెపివి భోగాలని సురేష్ తెలిపారు. తెలంగాణ ప్రజల ముందు బిజెపి ద్రోహిగా నిలబడక తప్పదని సురేష్ హెచ్చరించారు. బిసి రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ప్రయత్నంలో బిజెపి కలిసి రావాలని కేంద్రంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డుకునే ప్రయత్నం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అధికార యంత్రాంగం సైతం ప్రజలను అప్రమత్తం చేయాలని లోతట్టు ప్రాంతాల ప్రజలకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలని ఆయన కోరారు.



# పేదింటి గిరిజన ఆడపిల్లకు పెళ్ళికి తాళిబొట్టు మేట్టెలు అందజేత

**మానవత్వం చాటుకున్న**
**రూడావత్ రఘు నాయక్**

**సికే న్యూస్ ప్రతినిధి ఆగస్టు 13 ఖమ్మం:** ఖమ్మం నగరంలో గంధర్వ డాడీ బాట్ సమాజానికి చెందిన పేదింటి గిరిజన కుటుంబం దోన్వాన్ రమణ, సుజాత కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని కుమార్తె భవానీ, ఉపెందర్ నాయక్ తో నేడు జరిగిన వివాహానికి మంగళసూత్రం, కాలి మేట్టెలు పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.15000/- లు డాడీ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దుంగ్రోత్ శేఖర్ ద్వారా అందజేసి మానవత్వం చాటుకున్న డాడీ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రూడావత్ రఘునాయక్ ను పెళ్లి పందిట్లో బంధువులతో పాటు వివాహానికి హాజరైన వారు అభినందించారు. ఈ సందర్భంగా దుంగ్రోతు శేఖర్ మాట్లాడుతూ. గిరిజన ఆడపిల్ల భవానీ వివాహానికి సంబందించి కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి డాడీ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుల రూడావత్ రఘునాయక్ తెలుసుకొని పేదింటి గిరిజన ఆడపిల్ల వివాహానికి చేసిన సహాయం చాలా గొప్పదని కొనియాడారు. డాడీ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి నుండి నేడు వివాహం జరుపుకుంటున్న నవ దంపతులకు వారి తల్లి తండ్రులకు పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. కూతురు వివాహానికి సహాయం అందజేసిన డాడీ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రుడావత్ రఘు నాయక్ కు భవానీ తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డాడీ లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా నాయకులు రత్నావత్ వెంకన్న. దుంగ్రోతు రామ్ చందర్. డోన్ వన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# డి ఓ సి-20250813-డబ్ల్యూ ఏ2437 యొక్క సంబంధిత ఉత్పత్తులు

**ఓట్ల చోరీలో ఎన్నికల సంఘం**
**రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన బిజేపి**
**సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో భాగం**
**20 నుంచి రాష్ట్ర మహాసభలు**




**సికే న్యూస్ ప్రతినిధి** ఖమ్మం ఓట్లచోరికి విజెపికి సహకరించి భారత ఎన్నికల సంఘం దేశ ప్రజల ముందు దోషిగా నిలబడిందని సమాధానం చెప్పుకోలేని స్థితిలో అవేతనంగా మారుతుందని జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. బిజెపి గెలుపు కోసం అనేక అడ్డదారులు తొక్కిందని రాజ్యాంగ వ్యవస్థలను వాడుకున్నదని అందులో ఎన్నికల సంఘం ఒకటని ఆయన తెలిపారు. సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో యర్రాబాబు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ గెలుపును దొంగ చాటుకుగా తెచ్చుకున్న బిజెపికి పరిపాలన చేసే హక్కు లేదన్నారు. విపక్షాలపై సిబిఐ, ఈడిలను ప్రయోగించిందని కొందరిని లోబర్చుకుని మరికొందరిని ఇబ్బందుల పాలు చేసిందన్నారు. మొత్తంగా రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన చరిత్రను బిజెపి ముటకట్టుకుందన్నారు. 2020-24 పార్లమెంటు ఎన్నికల సందర్భంగా అన్ని ఆరాష్ట్రాల్లోనూ ట్యాంపరింగ్కు పాల్పడిందని ఆధారాలతో నిరూపితమవుతుందని సుప్రీం కోర్టులో ఓట్ల తొలగింపుపై విచారణ జరుగుతున్న సందర్భంలో మరణించినందున తొలగించామని ఎన్నికల సంఘం న్యాయవాదులు చెబుతుండగా వారు సజీవులుగా న్యాయస్థానానికి హాజరు కావడంతో ఎన్నికల సంఘం తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్వేచ్ఛగా పనిచేయాల్సిన సంఘానికి రాజకీయ మరక అంటుకుందన్నారు. మోడీ ఒక పక్క దేశ సంపదను కార్పొరేట్లకు తాకట్టుపెడుతూ మరో పక్క దేశ సార్వభౌమాధికారాన్ని, అలీన విధానాన్ని తోసిరాజని మోడీ ముందు మోకారిల్లుతున్నాడని హేమంతరావు ఆరోపించారు. ప్రధానిగా కాక ట్రంప్ ఏజెంట్ గా ప్రధాని మోడీ ఉన్నారని ఆయన తెలిపారు. ఇంబానీ, అదానీ దేశ సంపదను దోచుకుంటుంటే మోడీ ప్రోత్సహంతో అధికార యంత్రాంగం యధాశక్తి సహకరిస్తుందన్నారు. దేశీయ సంస్థలు కార్పొరేట్ల పరమయ్యాయని ఇప్పుడు వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేటీకరణ చేసి మోడీ చేతులు దులుపుకునే యత్నంలో ఉన్నారని హేమంతరావు ఆరోపించారు. దేశంలో అప్రకటిత అత్యవసర పరిస్థితి నెలకొందని తెలిపారు. వ్యవసాయ పరిరక్షణ కోసం మరో పోరాటం తప్పదని ఇందుకు కమ్యూనిస్టు పార్టీ ముందు వరుసలో ఉండాలన్నారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తాత్సరం చేస్తుందని హేమంతరావు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు. రసాయనిక ఎరువుల కొరత ఇబ్బందికరంగా మారరాదని ఇందు కోసం ప్రత్యేక కార్యాచరణ అవసరమని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఈనెల 20 నుంచి 22 వరకు మేడ్చల్లో జరుగుతాయని 13 జిల్లాల నుంచి 700 నుండి ప్రతినిధులు హాజరుకానున్నారన్నారు.
ఈ మహాసభలకు జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శి కె. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, చాడ వెంకటరెడ్డి తదితరులు హాజరవుతారున్నారు. మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఖమ్మం నగరం ఒకప్పుడు ఆదర్శంగా ఉండేదని ఇప్పుడు యువత గాడి తప్పిందని ఇది భవిష్యత్తులో శాంతిభద్రతల సమస్యగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అధికార యంత్రాంగం ఇటువంటి ఆరాచకం వెళ్లునుముకోక ముందే తుదముట్టించాలని సూచించారు. రాష్ట్ర మహాసభలకు హాజరయ్యే ప్రతినిధులను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

### పవన్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నారా?

## ఇక క్యాడర్ కు పండగేనా?

జనసేన పార్టీ అధినేత ఇక వేగం పెంచుతున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇప్పటి వరకూ ఒక లెక్క, ఈ నాలుగేళ్లు మరొక లెక్క, జమిలి ఎన్నికలు జరిగితే ముందుగానే ఎన్నికలు వస్తాయి. మరోసారి అధికారంలోకి రావాలన్న కసితో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఏడాది కాలంగా తన మంత్రిత్వ శాఖకే పరిమితమవుతూ దానిపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. పెద్దగా పార్టీని కూడా పట్టించుకోలేదు. అదే సమయంలో కాపు సామాజికవర్గానికి కూడా తాను ఎటువంటి ప్రయోజనం అధికారంలోకి వచ్చిన తర్వాత చేయలేదు. కేవలం తన మంత్రిత్వ శాఖను అర్థం చేసుకునేందుకే ఇంత సమయం పవన్ కల్యాణ్ తీసుకున్నారని చెబుతున్నారు.

**మంత్రిత్వ శాఖపైనే...**

తొలిసారి మంత్రిగా బాధ్యతలను చేపట్టడం అందులో ఫెయిల్ కాకూడదన్న భావనతోనే పవన్ జనానికి, క్యాడర్ కు దూరంగా ఉన్నారంటున్నారు. ఇక హనీమూన్ పీరియడ్ ముగియడంతో పాటు పవన్ పనితీరుపై విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. జనసేన నేతలు కూడా సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. తాము అప్పుల పాలయ్యామని, తమకు కనీసం పదవులు కూడా దక్కడం లేదని, కనీసం తమకు కూటమి పార్టీల్లో గౌరవం కూడా సరిగా దక్కడం లేదన్న అసంతృప్తితో ఉన్నారు. అందుకే పవన్ కల్యాణ్ పై గతంలో విమర్శలు చేస్తే వెంటనే సోషల్ మీడియా ద్వారానో, మీడియా సమావేశాలు పెట్టి ఖండించే వారు. కానీ గత కొద్ది రోజులుగా మాత్రం మౌనంగా ఉంటున్నారు.

**అసలుకే ఎసరు అని...**

ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే నాలుగేళ్లలో పార్టీ బలోపేతం మాట దేవుడెరుగు? అసలు కే ఎసరు వస్తుందని భావించి పవన్ కల్యాణ్ ఇక నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలతో సమావేశమవ్వడానికి నిర్ణయించుకున్నారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అదే సమయంలో కూటమి పార్టీలో కేర్ చేయని నియోజకవర్గాలను గుర్తించి అక్కడ పర్యటించేందుకు కూడా ప్లాన్ చేసుకుంటున్నట్లు సమాచారం. తద్వారా అక్కడి నేతల్లో జోష్ నింపడమే కాకుండా తెలుగుదేశం పార్టీ నేతలకు కూడా పరోక్ష హెచ్చరికలు జారీ చేయవచ్చని భావిస్తున్నారు.

**ఈ ప్రతిపాదనలతో...**

దీంతోపాటు మరో ప్రతిపాదనను కూడా చంద్రబాబు నాయుడు ముందు పవన్ కల్యాణ్ పెట్టే అవకాశముందని తెలిసింది. వరసగా అనేక నియోజకవర్గాల నుంచివస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి కూటమి పార్టీల అగ్రనేతల ఉమ్మడి సమావేశం నిర్వహించాలని కూడా చంద్రబాబును కోరనున్నట్లు తెలిసింది. కనీసం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా జనసేన నేతలను కొందరు టీడీపీ నేతలు అడ్డుకుంటుండటంతో అటువంటి విషయాలను కూడా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే ఆ నియోజకవర్గాల నేతలను పిలిపించి మాట్లాడాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. మొత్తం మీద పవన్ కల్యాణ్ తన రూటు మార్చి వెళ్లేందుకు రోడ్డు మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారట.

# నకిలీ పుచ్చకాయను గుర్తించడం ఎలా...




వేసవి దగ్గరకు వచ్చింది. ఈ సీజన్‌లో ఎక్కువ డిమాండ్ ఉండేది పుచ్చకాయలకు. అయితే వీటికి రంగు రావడానికి కొన్ని రసాయనాలు కలుపుతూ ఉంటారు. వాటిని గుర్తించాలి. ఇలాంటి పుచ్చకాయ తింటే ఆరోగ్యమేమో కాని... అనారోగ్యం మాత్రం తప్పక వస్తుంది. మరి రసాయనాలు కలిపిన పుచ్చకాయను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. . . .

పుచ్చకాయను చూస్తే నోరూరుతుంది. అలాగే పుచ్చకాయ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరంలో ఎర్ర రక్త కణాలను పెంచుతుంది. నీటి శాతాన్ని నిర్వహిస్తుంది. క్యాన్సర్‌తో పోరాడుతుంది, గుండె ఆరోగ్యానికి మంచిది, కళ్లకు మంచిది, వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం. వేసవిలో తప్పకుండా తినాల్సిన వాటిలో ఒకటి ఇది. మార్కెట్‌లో లభించే అన్ని పుచ్చకాయలు మంచివే అని చెప్పలేం. అవి త్వరగా పండేందుకు వాటిలో రసాయనాలు కలుపుతూ ఉంటారు. పుచ్చకాయలు త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, లోపలి భాగం ఎరుపు రంగులో ఉండాలని వివిధ కారణాలతో పుచ్చకాయలకు రసాయనాలు కలుపుతారు. ఆ పండ్లు చూసినప్పుడు చాలా ఎర్రగా ఉంటాయి. కానీ రుచి మాత్రం ఉండదు. పండును తియ్యగా చేసేందుకు రసాయనాలు కూడా ఉపయోగిస్తారు. ఇలాంటి పండ్లు ఆరోగ్యానికి చాలా హానికరం.

సూదితో పొడిచిన రంధ్రం

సాధారణంగా పండ్లను సరిగా పరిశీలిస్తే అందులో కెమికల్ కలిపారో లేదో అర్థం చేసుకోవచ్చు. నిశితంగా పరిశీలిస్తే మీకే తెలుస్తుంది. పుచ్చకాయలో సూదితో పొడిచిన చిన్న రంధ్రం ఉంటుంది. అమ్మేవారిని అడిగితే ఈ విషయం ఒప్పుకోరు. ఇలాంటి పండ్లు కొని ఆరోగ్యాన్ని పాడు చేసుకోకండి.పండ్లు త్వరగా పక్వానికి రావడానికి కార్బైడ్‌ను కలుపుతారు. ఇది ఇథనాల్ వాయువును ఉత్పత్తి చేస్తుంది. దీని ఫలితంగా పండ్లు త్వరగా పండుతాయి. త్వరగా పక్వానికి రావడానికి, రంగు వచ్చేలా చేయడానికి సుడాన్ రెడ్, మిథనాల్ ఎల్లో, మెర్క్యూరీ క్రోమేట్ వంటి రసాయనాలను కూడా ఉపయోగిస్తారని ఆహార నిపుణులు చెబుతున్నారు.

**రసాయనాలు ఇంజెక్ట్ చేస్తారు**

పుచ్చకాయలను కొందరు ఎర్లీగానే కట్ చేసి తీసుకొస్తారు. దానిలో రసాయనాలను ఇంజెక్ట్ చేస్తారు. అయితే ఇలా చేసినప్పుడు గుజ్జు పగిలిపోయి రంగులో తేడా ఉంటుంది. కోసినప్పుడు విడిపోతే ఆ పుచ్చకాయలో కెమికల్ కంటెంట్ ఉందని చెప్పొచ్చు. కొన్నిసార్లు మనం పుచ్చకాయను కోస్తుంటే గుజ్జులో తేడా కనిపిస్తుంది. కింద పడుతూ ఉంటుంది. అది సరైనది కాదని అర్థం.

**తెల్లటి మచ్చలు కనిపిస్తే..**

పుచ్చకాయ పండ్లపై తెల్లటి మచ్చలు కనిపిస్తే, అలాంటి పండ్లపై రసాయనాలు స్ప్రే చేసినట్లు భావించవచ్చు. వాటిని చేతులతో తాకగానే పౌడర్ చేతులకు అంటుకుంటుంది. అలాంటి పండ్లను కొనకండి. త్వరగా పండేందుకు ఇలాంటి కెమికల్స్ వాడుతారు. ఆరోగ్యానికి మంచిది కాదు.పుచ్చకాయ బాగా పండాలి. కానీ కాయలుగా ఉన్నప్పుడే వాటిని తీసుకొచ్చి కొందరు రసాయనాలు కలుపుతారు. దీంతో పండిన పుచ్చకాయ గింజలు చాలా చిన్నవిగా ఉండాయి. అదే సహజంగా పండిన పుచ్చకాయ పండ్ల గింజలు నల్లగా ఉంటాయి..., పెద్దగా ఉంటాయి.

**శరీరంపై దుష్ప్రభావాలు**

కార్బైడ్‌తో చేసిన పండ్లను తినడం వల్ల కాలేయం, మూత్రపిండాల

ఆరోగ్యం దెబ్బతింటుంది. మిథనాల్ కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. క్రోమేట్ కడుపు సమస్యలు, రక్తహీనత, మెదడు దెబ్బతినడం, సంతానోత్పత్తి తగ్గడం వంటి సమస్యలను కలిగిస్తుంది. మనం ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను తింటాం. కానీ మనం తినే పండ్లు శరీరానికి హాని కలిగించే అవకాశం ఉంది. ఎందుకంటే లాభం కోసం పండ్లపై రసాయనాలు వాడుతున్నారు. రసాయన రహిత పండ్లు తినడం మాత్రమే ఆరోగ్యానికి మంచిది. పుచ్చకాయ కొనేటప్పుడు పైన చెప్పిన విషయాలను గుర్తుంచుకోండి



# లైట్ బీరు తాగితే.. గుండె జబ్బులు రావంట..

# కిడ్నీలో రాళ్లు ఉండవంట..!

బీర్.. ఆ పేరు వినగానే ఉత్సాహం ఉరకలేస్తుంది కదూ.. అసలే ఎండాకాలం.. చిల్డ్ బీర్ కొడితే ఎంత బాగుండో అనిపిస్తోంది కదా.. బీర్ చాలా ఏళ్లుగా ఎక్కువమంది.. ముఖ్యంగా యువత ఇష్ట పడే మద్యం. పండుగలు, బెస్ట్ ఫ్రెండ్స్ కలిసినప్పుడు.. లేదా అప్పుడప్పుడు ఒంటరిగా కూడా యూత్ బీర్ కొడుతుంటారు.అయితే మద్యం ఆరోగ్యం హానికరం అని అంటుంటారు. కానీ వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే బీర్ ఆరోగ్యానికి హానికరం కాదట. మనం నమ్మకాలకు విరుద్ధంగా బీర్ కూడా మంచి ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుందట. బీర్ ను అతిగా వాడకుండా.. ఒక గ్లాసు బీర్ తో జీవితాన్ని సులభంగా, ఆనందంగా గడపడానికి సాయపడుతుందట.

బీర్ తయారీలో ఈస్ట్, హాప్ లు, తృణధాన్యాలతో తయారు చేయడం, వాటిని పులియ బెట్టడం ద్వారా బీర్ తయారు చేస్తారు. ఒక బీర్ క్యాన్ లో ఆల్కహాల్ గాఢతన 4-6 శాతం మాత్రమే ఉంటుంది. ఇందులో 40శాతం వరకు పోషకాలు గల పానియం ఉంటుంది. దీనిలో ఖనిజాలు, విటమిన్లు ఉంటాయి. బీర్ మితంగా వినియోగించినప్పుడు ఆరోగ్యానికి సహాయపడుతుంది బేవరేజెస్ కంపెనీ ప్రతినిధులు చెప్పారు. బీర్ తాగడం వల్ల కలిగే ఐదు ప్రయోజనాలను తెలుసుకుందాం..

**గుండెకు ఆరోగ్యాన్ని..**

బీర్ అనేది గుండెకు ఆరోగ్య కరమైన ఆల్కహాలిక్ పానియం. బీర్ తీసుకోని వారితో పోలిస్తే బీర్ తాగేవారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం 42 శాతం తక్కువగా ఉన్నట్లు తెలిసింది. అయితే బీర్ మితంగా తీసుకుంటేనే గుండె ఆరోగ్యంగా ఉంటుందని పరిశోధకులు అంటున్నారు. 5 శాతం ఆల్కహాల్ తీసుకోవడం మంచి వినియోగం అని .. ఆరోగ్యం అని చెపుతున్నారు.

**బ్లడ్ షుగర్ నియంత్రణ**

చాలా మందికి రక్తంలో చక్కెర (బ్లడ్ షుగర్) ఓ సాధారణ సమస్య అయింది. మితమైన బీర్ వినియోగం వల్ల రక్తంలో చక్కెర లెవెల్స్ ను నియంత్రణలో ఉంచొచ్చు. బీర్ వినియోగం డయాబెటిస్ కు ప్రమాదకరం అయినా ఇన్సులిన్ నియంత్రణకు పనిచేస్తుందని అధ్యయనాలు చెపుతున్నాయి. అయితే చక్కెర తో కూడిన ఆల్కహాలిక్ బీర్ పానియాలను అవాయిడ్ చేయాల్సి ఉంటుంది.

**కిడ్నీ స్టోన్స్**

మూత్రనాళ వ్యవస్థలోఅదనపు కాల్షియం నిల్వల నిరోధించడంలో మితమైన బీర్ వినియోగం సహాయ పడుతుంది. ఇది అధిక మూత్ర ఉత్పత్తి, మూత్ర నాళాలను విస్తరింపజేసి మూత్ర పిండాల రాళ్లను నొప్పి లేకుండా ఫ్లష్ చేస్తుంది. అయితే ఇక్కడో పెద్ద సమస్య ఉంది. అధికంగా బీర్ తాగితే మూత్రపిండాల్లో రాళ్లు వస్తాయి. కాబట్టి బీర్ వినియోగం మితంగా ఉండాలి.

**క్రియేటివిటీని పెంచుతుంది**

బీర్ తాగితే క్రియేటివిటీ పెరుగుతుందట. కాన్షియస్ నెస్ అండ్ కాగ్నిషన్ అనే జర్నల్ చేసిన ఓ అధ్యయనంలో బీర్ సేవించే పురుషులు , సాధారణ పురుషులకంటే వేగంగా శబ్ద పజిల్ లను పరిష్కరించగలరని తేలింది. ఇది సమస్యల పరిష్కార నైపుణ్యాలను మెరుగు పర్చే నమ్మకం స్థాయిని గణనీయంగా పెంచుతుందట.

సో.. బీర్ తాగితే మంచిదే.. కానీ అధికంగా తాగితే ఆరోగ్యానికి ప్రమాదమే.. జాగ్రత్త వహించాలి.



## నిక్కీ తంబోలి చీరలో మెస్మరైజ్ చేసింది

# ఎంత హైటున్న హీరో అయినా ఒకే!



లవ్ టుడే%-%తో టాలీవుడ్ కి పరిచయమైన యంగ్ బ్యూటీ ఇవానా గురించి చెప్పాల్సిన పనిలేదు. తొలి సినిమాతోనే అమ్మడు యువత అటెన్షన్ డ్రా చేసింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీ తో కుర్ర కారులో క్రేజీ బ్యూటీగా మారిపోయింది. వైవిధ్యమైన హవభావాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. ఇటీవలే %-%సింగిల్%-% తో తెలుగులోనూ లాంచ్ అయింది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధించింది. కేతిక పాత్ర కంటే ఇవానా పాత్రకే మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో ఓ ఛాన్స్ అందు కుందనే ప్రచారం జరుగుతోంది. సక్సెస్ పరంగా ఇవానా ట్రాక్ బాగుంది. కోలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ పాజిటివ్ గానే కనిపి స్తుంది. యూత్ లోనూ క్రేజీ బ్యూటీగా వైరల్ అవుతోంది. %-%సింగిల్%-% తర్వాత తెలుగులో ఫాలోయింగ్ రెట్టింపు అయింది. ఇక ఇవానా వయసు విషయానికి వస్తే అమ్మడికి 25 ఏళ్లు. అంటే స్టార్ హీరోలందరితో నటించే వయసే. 20 ఏళ్ల నటే 50-40 ఏళ్ల వయసున్న హీరోలతో రొమాన్స్ చేస్తున్నారు. కాబట్టి ఇవానికి వయసు అడ్డంకి కాదు. మరి హైట్ సంగతేంటి? అంటే అమ్మడు ఎత్తు ఐదు అడుగులే. అయినా సరే నటిగా తానెంత ఎంత పెద్ద స్టార్ అయినా....ఎంత హైట్ ఉన్నా సరే మ్యానేజ్ చేస్తానంటూ నమ్మకాన్ని వ్యక్తం చేసింది. నటికి హైట్ అన్నది పెద్ద సమస్య కాదని ధీమా వ్యక్తం చేసింది. నిజమే నిజం గా హైట్ సమస్య అయితే రష్మికా మందన్నా నేషనల్ క్రష్ అయ్యేదా? నేడు రష్మిక పాన్ ఇండియా క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. రష్మిక ఇవానా కంటే కాస్త పొడవు. 5.3 రష్మిక హైట్. కానీ కెమెరా యాంగిల్ లో రష్మిక కంటే ఇవానా ఎత్తుగా కనిపిస్తుంది. శరీరంలో కొన్ని రకాల మార్పులే ఇలాంటి వ్యత్యాసానికి దారి తీస్తుంటాయి? అన్నది తెలిసిందే. ప్రస్తుతం ఇవానా టాలీవుడ్ నే టార్గెట్ చేసి పనిచేస్తున్నట్లు తెలిపింది. ఇక్కడ అవకాశాలు వస్తే ఇక్కడే బిజీ అవ్వాలని కోరుకుంటుంది. నటిగా ఇవానాను ఎంచాల్సిన పనిలేదు. మంచి పెర్పార్మర్. యువ నాయికలకు బాగా సెట్ అవుతుంది. కెరీర్ ఇప్పుడే మొదలైంది కాబట్టి నిర్మాతలకు అందుబాటులో ఉంటుంది. మరి ఇవానా ప్రతిభను ఎంత మంది గుర్తిస్తారో చూడాలి.



## బ్లాక్‌మెయిల్ ఈవెంట్‌లో చంద్రిక రవి భారతీయ వస్త్రధారణ

# ప్రపంచ రికార్డ్ బ్రేక్ చేసిన దీపిక.. ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డ్!



ఈ మధ్యకాలంలో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టే కొత్తవాళ్లను మొదలుకొని సీనియర్ స్టార్ సెలబ్రిటీల వరకు చాలామంది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఈ సోషల్ మీడియా ఖాతాల ద్వారా తమకు సంబంధించిన ప్రతి విషయాన్ని అభిమానులతో పంచుకుంటున్నారు. అలాగే ప్రమోషనల్ వీడియోలు కూడా షేర్ చేస్తూ.. ఒకవైపు ఆర్థికంగా ఎదుగుతూనే.. మరొకవైపు అరుదైన రికార్డులు కూడా క్రియేట్ చేస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొనే కూడా చేరిపోయింది. ఈమె చేసిన ఒక్క రీల్ ఏకంగా ప్రపంచ స్థాయి రికార్డును బ్రేక్ చేయడమే కాకుండా ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డు అందుకుంది దీపిక పదుకొనే. అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా దీపికా పదుకొనే హిల్టన్ అనే హోటల్ యాడ్ కోసం పనిచేసింది. ఈ యాడ్ కు సంబంధించిన వీడియోని ఆమె తన సోషల్ మీడియా ఖాతా ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. అయితే ఈ రీల్ షేర్ చేసిన 8 వారాలలోనే.. ఏకంగా 1.90 బిలియన్ల(190 కోట్ల )వ్యూస్ వచ్చాయి. దీంతో ఇది ప్రపంచంలోనే అత్యధిక వ్యూస్ రాబట్టిన రీల్ గా రికార్డ్ సృష్టించింది. అయితే ఇప్పటివరకు ఈ రికార్డు హార్దిక్ పాండ్య (1.6 బిలియన్లు)పై ఉండేది ఇప్పుడు ఆ రికార్డును దీపికా పదుకొనే బ్రేక్ చేసింది. ఇకపోతే దీపిక పదుకొనేకి ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారుగా 80 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఇదిలా ఉండగా మరోవైపు ఈ అరుదైన రికార్డును అందుకోవడంతో దీపికాపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. అందులో భాగంగానే కొంతమంది ఫాలోవర్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఒక నెలలో రెండు బిలియన్ వీక్షణలు సాధించడం మామూలు విషయం కాదు అని ఒక నెటిజన్ కామెంట్ చేస్తే.. మరొక నెటిజన్ 1.9 బిలియన్ అంటే ఎంత? నేను మొదటిసారి బిలియన్ వీక్షణాలను చూశాను అంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

ఇంకొక అభిమాని ఇది కేవలం ఒక ఆడ్ మాత్రమే.. ఇక మీరే ఊహించండి.. ఒక ప్రకటనకే దీపిక ఇంత వైరల్ అయింది అంటే.. ఆమె నిజంగా ఎంత ఐకానిక్ అని ఆలోచించండి అంటూ.. ఇలా ఎవరికి వారు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. మొత్తానికైతే దీపిక సాధించిన

ఈ రికార్డుకి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

చివరిసారిగా కల్కి 2898AD సినిమాలో కనిపించిన ఈమె.. ఈ సినిమా తర్వాత సింగం ఎగైన్ అనే సినిమాలో కూడా నటించింది. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కొంతకాలం విశ్రాంతి తీసుకున్న దీపిక.. మళ్లీ వరుస పెట్టి సినిమాలు ప్రకటిస్తోంది. అందులో భాగంగానే అట్లీ, అల్లు అర్జున్ కాంబినేషన్లో వస్తున్న AA22xA6 సినిమాలో అవకాశం అందుకుంది.అలాగే షారుఖ్ ఖాన్,సుహానా ఖాన్, అమితాబ్ బచ్చన్ కాంబినేషన్లో వస్తున్న కింగ్ అనే సినిమాలో కూడా అవకాశం లభించింది. అలాగే బ్రహ్మాస్త్ర పార్ట్ 2 తో పాటూ కల్కి సీక్వెల్ లో కూడా దీపిక నటిస్తోంది